ఎసిబి డిఎస్‌పిగా శ్రీహరి రాజు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

అవినీతి నిరోధక శాఖ, రాజమహేంద్రవరం రేంజ్ డిఎస్‌పిగా డి.శ్రీహరిరాజు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని తూర్పు గోదావరి, కాకినాడ, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాల పరిధిలో ప్రభుత్వ అధికారుల అవినీతిపై రాజమహేంద్రవరం రేంజ్ డిఎస్‌పికి సమాచారం ఇవ్వాలనుకునే వారు ఈ కింది ఫోన్ నెంబరులకు సమాచారం ఇవ్వాలని శ్రీహరిరాజు తెలిపారు. ఎసిబి, రాజమహేంద్రవరం రేంజ్ డిఎస్‌పి ఫోన్ నెంబరు 9440446160.

డిఎస్‌పి శ్రీహరిరాజు

తెలుగు తమ్ముళ్ల సిగపట్లు

- టిడిపిలో గ్రూపుల పోరు
- జనసేన పొత్తు నేపథ్యంలో టికెట్లపై ఉత్కంఠ
- కొవ్వూరు, గోపాలపురం, నిడదవోలులో పార్టీలో అనిశ్చితి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం ప్రతినిధి

తూర్పు గోదావరి జిల్లావ్యాప్తంగా టిడిపిలో ఆధిపత్య పోరు కొనసాగుతోంది. కొవ్వూరు రెవెన్యూ డివిజన్‌లోని నిడదవోలు, గోపాలపురం, కొవ్వూరులో పరిస్థితి మరింత తీవ్రంగా ఉంది. ఈ మూడు నియోజకవర్గాల్లో టిడిపికి బలమైన పునాది ఉన్నప్పటికీ 2019 ఎన్నికల్లో ఓటమి చవి చూడక తప్పలేదు. వైసిపి అభ్యర్థుల గెలుపునకు వైఎస్.జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర ప్రభావంతో పాటు టిడిపిలో ఆధిపత్య పోరు ఓటమికి ప్రధాన కారణం అంటున్నారు. నిడదవోలు నియోజకవర్గంలో బూరుగుపల్లి శేషారావు 2009లోనూ, 2014లో రెండుసార్లు ఎంఎల్‌ఎగా గెలిచారు. అదే నియోజకవర్గంలో ప్రముఖ వ్యాపారవేత్త కుందుల సత్యనారాయణ 2019లో టికెట్ ఆశించారు. బూరుగుపల్లి శేషారావు సీనియర్ కావడంతో అధినేత ఆయన వైపే మొగ్గు చూపించారు. కుందుల సత్యనారాయణకు పెరవలి మండలంలో పట్టు ఉంది. బూరుగుపల్లి శేషారావుకు గత ఎన్నిల్లో సహకరించకపోవడంతో ఓటమి తప్పలేదని సుస్పష్టం. అమరావతి రాజధాని రైతుల యాత్ర, యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో ఇద్దరు నేతలూ పోటా పోటీగా తమ సహాయసహకారాలు అందించారు. అధినేత చంద్రబాబు శేషారావువైపు, లోకేష్ కుందుల సత్యనారాయణ వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. అదృష్టం ఎవరిని వరిస్తుందో చూడాలి. ఈ ప్రాంతలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జి బివిఎస్ఎన్ ప్రసాద్ టికెట్ ఆశిస్తున్నారు. ఉండ్రాజవరం మాజీ సర్పంచ్‌గా గతంలో సేవలందించారు. ప్రముఖ సినీ నిర్మాత కావడంతో జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఈ నియోజకవర్గం కోరుతున్నట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో అక్కడ టిడిపి, జనసేన కూటమి కార్యకర్తల్లో గందరగోళం నెలకొంది. గోపాలపురం నియోజకవర్గంలో 1983, 85, 89 వరుసగా మూడు ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి కారుపాటి వివేకానంద గెలుపొందారు. 1994, 99 రెండు ఎన్నికల్లోనూ టిడిపి అభ్యర్థి జొన్నకూటి బాబాజీరావు గెలుపొందారు. 2009లో తానేటి వనిత, 2014లో ముప్పిడి వెంకటేశ్వరరావు



తెలుగుదేశం పార్టీ నుంచి గెలుపొందారు. ఘన చరిత్ర ఉన్న ఈ నియోజక వర్గంలో ముప్పిడి వెంకటేశ్వరరావు స్థానికంగా ముఖ్యనాయకులను కలుపు లేకపోవడం, నియోజకవర్గంలో అందుబాటులో లేకపోవటం వంటి కారణాలతో 2019లో ఓటమి పాలయ్యారు. ఆ పార్టీ అధినేత చంద్రబాబు తాజా ఎన్నికల్లో మద్దిపాటి వెంకటరాజుకు టికెట్ ఇచ్చే యోచనలో ఉన్నారు. మద్దిపాటి వెంకటరాజుకు స్థానికంగా అనుకూల పరిస్థితులు ఉన్నాయి. జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు ఇటీవల 400 కార్లతో మద్దిపాటి వద్దు ఎవరైనా మాకు ముద్దు అనే నినాదంతో అమరావతి వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి లోకల్‌గా స్పందన లభించలేదు. తాజా పరిణామాలు గత పరిస్థితులను పునరావృతం చేసేలా ఉన్నాయి. ఈ నియోజకవర్గంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జి దొడ్డిగర్ల సువర్ణ రాజు టికెట్ ఆశిస్తున్నారు. 2014లో వైసిపి టికెట్ కోసం ప్రయత్నం చేసి విఫలమయ్యారు. అప్పటి నుంచి సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో ఉన్నారు. కొవ్వూరు నియోజకవర్గంలో మాజీ మంత్రి జవహర్, అదే పార్టీలో మద్దిపట్ల శివరామకృష్ణ రెండు వర్గాలుగా చీలిపోయారు. కొవ్వూరు రామా సొసైటీ అధ్యక్షునిగా, ప్రస్తుతం అర్బన్ బ్యాంక్ అధ్యక్షులుగా మద్దిపట్ల కొనసాగుతున్నారు. 1983, 85, 89, 94లో పెండ్యాల వెంకట కృష్ణారావు తెలుగుదేశం నుంచి వరుసగా నాలుగుసార్లు గెలుపొందారు. 2004లో మరోసారి గెలిచి విజయఢంకా మోగించారు. 2009లో టివి.రామారావు, 2014లో కెఎస్ జవహర్ తెలుగుదేశం పార్టీ నుంచి గెలుపొందారు. తెలుగుదేశం కంచుకోటగా ఉన్న ఈ నియోజకవర్గంలో 2014 అనంతరం రెండేళ్లకే వర్గ విబేధాలొచ్చాయి. ఆధిపత్య పోరు కొనసాగింది. ఈ నేపథ్యంలో 2019లో టిడిపికి ఓటమి తప్పలేదు. అయితే ఈ ఐదేళ్లలోనూ పరిస్థితిని అధినేత చక్కదిద్దలేకపోయారు. ఇరు గ్రూపుల్లో ఒకరి చొప్పున నియోజక వర్గ త్రిసభ్య కమిటీ వేసినా ఫలితం లేకపోయింది. ప్రస్తుతం ఈ నియోజకవర్గంలో టిడిపి నుంచి టికెట్ ఆశించే వారి సంఖ్య ఘణనీయంగా ఉంది. గోపాలపురం మాజీ ఎంఎల్‌ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు, ప్రముఖ బిల్డర్ రాపాక శ్రీనివాసరావు, ప్రముఖ కాంట్రాక్టరు గడ్డం గంగాచలం, రిటైర్డ్ హాస్టల్ వార్డెన్ పెనుపాక జయరాజు, ప్రముఖ వ్యాపారవేత్త వేమగిరి వెంకటరావు, ప్రముఖ కాంట్రాక్టర్ ముప్పిడి రాజు, కొప్పాక జవహర్ తదితరులు టిడిపి అధినేత ఆశీస్సుల కోసం ఎదురు చూస్తున్నారు. జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాజీ ఎంఎల్‌ఎ టివి.రామారావు టికెట్ ఆశిస్తున్నారు. గతంలో టిడిపి తరుపున 2009లో గెలుపొందారు. 2014లో టికెట్ ఇవ్వలేదని పార్టీని వీడారు. అనంతరం వైసిపి తాజాగా జనసేనలో క్రియాశీలకంగా పని చేస్తున్నారు. ఈ మూడు నియోజకవర్గాల్లో వర్గపోరు అధిగమించకపోతే కూటమి అభ్యర్థులకు 2019 ఎన్నికల ఫలితాలే పునరావృతం అవుతాయనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోంది.

హౌసింగ్ లబ్ధిదారులకు వడ్డీ రాయితీ జమ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

పేదలందరికీ ఇళ్ల నిర్మాణాలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అందచేస్తున్న ప్రోత్సాహంతో పాటు డ్వాక్రా మహిళా సభ్యులకు ఇళ్ల నిర్మాణం కోసం ముందస్తు పెట్టుబడి సాయం అందిస్తున్నట్టు కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత తెలిపారు. గురువారం తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వర్చువల్ ద్వారా 'నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు' లబ్ధిదారులకు వడ్డీ రాయతీ జమ చేశారు. కలెక్టరేట్ నుంచి ఈ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వం అందజేస్తున్న ఆర్థిక చేయూతకు అదనంగా ఇంటి నిర్మాణం కోసం దశల వారీగా నిర్మాణాలు పూర్తి చేసిన వెంటనే తదుపరి దశ నిర్మాణం కోసం ముందస్తు ఆర్థిక సాయం అందచేస్తున్నట్టు తెలిపారు. ఇంటి నిర్మాణాలను వేగవంతం చేయాలనే సంకల్పంతో పెట్టుబడి పెట్టే మొత్తాన్ని దశలవారీగా లబ్ధిదారుల ఖాతాకు జమ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా 53,269 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికీ రూ.35 వేల చొప్పున రూ.186.67 కోట్ల మేర అదనపు రుణసదుపాయం కల్పిస్తామని తెలిపారు. ఆ రుణాలు తీసుకున్న లబ్ధిదారులు తదుపరి దశకు చెందిన ఇళ్ల నిర్మాణ పురోగతి సాధించిన వారిలో ఇప్పటి వరకూ 17,723 మందికి రూ.2,24,52,343 మేర తొలి విడత వడ్డీ రాయతీ సొమ్ము వారి ఖాతాలకు జమ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఎంపీ మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ జగనన్న కడుతున్నవి ఇళ్లు కాదు.. అవి ఊళ్లు అని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 31 లక్షల పైచిలుకు ఇళ్ల స్థలాలను ఉచితంగా అందించడమే గాకుండా ఇంటి నిర్మాణానికి గాను పావలా వడ్డీకే రూ.35 వేల చొప్పున బ్యాంకు రుణం కూడా అందిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు గ్రీన్ బ్యూటిఫికేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్, రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

వడ్డీ రాయితీ చెక్కు విడుదల చేస్తున్న కలెక్టర్, ఎంపీ భరత్

మత్స్యకారులకు అనేక సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి - రాజమండ్రి రూరల్

వేట మీదనే ఆధారపడి జీవిస్తున్న గంగపుత్రులు మత్స్యకారులకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అందిస్తోందని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, వైసిపి రాజమహేంద్రవరం రూరల్ కో ఆర్డినేటర్ చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ అన్నారు. ధవళేశ్వరంలో మత్స్యకారుల ఆత్మీయ సమావేశంలో స్థానిక నాయకులతో కలిసి గురువారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మత్స్యకారులు ఆర్థికంగా బలపడేందుకు మరిన్ని కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని చెప్పారు. నేటి ప్రజా జీవనంలో అన్ని అవసరాల్లోను బలహీన వర్గాల ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. బిసిలు సమాజంలో వెనుకబడిన వారు కాదని, వెన్నెముక వంటి వారని గుర్తించిన ఏకైక నాయకుడు సిఎం వైఎస్.జగన్ అన్నారు. దేశంలో అత్యంత ప్రతిష్టాత్మమైన 125 అడుగుల డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని విజయవాడ నడి బొడ్డున ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆవిష్కరిస్తున్నారని తెలిపారు. తొలుత మంత్రి శ్రీనివాస వేణుగోపాలకృష్ణ మత్స్యకారులు, స్థానిక నాయకులతో కలసి ధవళేశ్వరం బస్టాండ్ నుంచి జక్కంపూడి సీతారత్నం కళ్యాణ మండపం వరకు పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి వేణు

కలెక్టరేట్‌లో రక్త దాన శిబిరం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

తరుచుగా రక్తదానం మరియు ప్లాస్మా దానం చేయడం ద్వారా జీవితాన్ని పంచవొచ్చునని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు 'సామాజిక సమతా సంకల్పం' వేడుకల సందర్భంగా గురువారం ఉదయం కలెక్టరేట్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని కలెక్టర్, జెసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.మాధవీలత మాట్లాడుతూ విజయవాడలో 125 అడుగుల అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం ఆవిష్కరణ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రక్తదానం చేయడంతో పాటు, ప్లాస్మా దానం చెయ్యడం ద్వారా మరొకరి జీవితాన్ని నిలపుగలుగుతాం అన్నారు. గురువారం రక్తదాన శిబిరంలో జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ నాయక్, ఎయిడ్స్ లెప్రసీ నియంత్రణాధికారి డాక్టర్ ఎన్.వసుంధర, జిల్లా క్రీడాధికారి బివివి.శేషగిరి రావు, ఇతర జిల్లా అధికారులు, రెడ్ క్రాస్ సభ్యులు, ఎన్‌సిసి కెడెట్స్ రక్తదానం చేశారు.

రక్తదానం చేస్తున్న జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్

విద్యార్థి అఖిల్ నివాస్‌ను అభినందిస్తున్న ఎంపీ భరత్

అఖిల్‌కు ఎంపీ భరత్ అభినందన

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

శ్రీచైతన్య విద్యార్థి పూసల వెంకట అఖిల్ నివాస్‌ను ఎంపీ మార్గాని భరత్ రామ్ అభినందించారు. నియోజకవర్గంలో పరిపాలనా అంశాలు, రాష్ట్ర ప్రజలు జరుపుకునే సంక్రాంతి పండుగ అంశాలపై శ్రీచైతన్య 8 క్లాస్ విద్యార్థి అఖిల్ ప్రాజెక్టు వర్క్ చేస్తుండడంపై ఆయన విద్యార్థిని అభినందించారు. ఇటువంటివి రాష్ట్రానికి ఉపయోగకరమైన మరిన్ని ప్రాజెక్టులు చేయాలని, భవిష్యత్తులో ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

కందుల దుర్గేష్‌కు పలువురి పరామర్శ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

జనసేన పార్టీ ఉమ్మడి తూర్పు గోదావరి అధ్యక్షుడు కందుల దుర్గేష్ సతీమణి ఉషారాణి ఇటీవల మరణించడంతో దుర్గేష్‌ను పలువురు గురువారం పరామర్శించారు. జనసేన నాయకులు నాదెండ్ల మనోహర్, రాజమండ్రి రూరల్ ఎంఎల్‌ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఉషారాణి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నిడదవోలులో జగనన్న ఆరోగ్య సురక్ష

ప్రజాశక్తి - నిడదవోలు

మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, వైస్ చైర్‌పర్సన్ గంగుల వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో 3వ సచివాలయంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమం నిర్వహించారు. 26 వార్డ్ ఇన్‌ఛార్జి తోలేటి కోటేశ్వరరావు, 27వ వార్డ్ ఇన్‌ఛార్జి పాల మణికిరణ్, మెడికల్ ఆఫీసర్ తేజశ్రీ, స్వాతి, రేష్మా పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది

120 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-నిడదవోలు

రోటరీ క్లబ్ ఆధ్వర్యాన ఎంవి.నగర్, ఎన్‌టిఆర్ కాలనీ జంక్షన్ వద్ద గురువారం గెల్లా రాజు ఆర్థిక సాయంతో 120 మందికి ఉచితంగా సుగర్, బిపి పరీక్షలు నిర్వహించారు. ఇలాంటి శిబిరాలను వినియోగించు కోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ గుంపుల వెంకటేశ్వరరావు, సెక్రటరీ ఆకుల రాజీవ్ క్లబ్ సలహాదారులు ఇంజే శేఖర్, ప్రెసిడెంట్ రాచర్ల చైతన్య బాబు, ట్రెజరర్ తుమ్మెద సత్తి రాజు, వార్డ్ కౌన్సిలర్ దాకే అనిల్, స్థానికులు చెట్టే రాజు, జి.చిన్న పాల్గొన్నారు.

38వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె

తమ డిమాండ్లు నెరవేర్చాలని అంగన్‌వాడీలు జిల్లావ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం 38వ రోజుకు చేరింది.

ప్రజాశక్తి-యంత్రాంగం

రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద 24 గంటల నిరాహార దీక్షను ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.బేబీరాణి ప్రారంభించారు. దీక్షలనుద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎం.సుందరబాబు మాట్లాడారు. 38 రోజులుగా, పండగల్లో సైతం అంగన్వాడీలను పస్తులు ఉంచారన్నారు. నాలుగున్నరేళ్లలో నిత్యావసర ధరలు, విద్యుత్ ఛార్జీలు, పన్నుల భారాలు ఎన్నో రెట్లు పెంచిన ప్రభుత్వం వేతనాలు పెంపు విషయంలో మీనమేషాలు లెక్కిస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజులోవ, జిల్లా కమిటీ సభ్యుడు బి.పవన్, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు ఎస్-ఎస్.మూర్తి, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఎన్.రాజా, నాయకులు సుబ్బలక్ష్మి, జె.సునీత, కె.శారద అంగన్‌వాడీ వర్కర్లు హెల్పర్లు పాల్గొన్నారు. **చాగల్లు** సమ్మె శిబిరంలో అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకులు కె.లక్ష్మి మాట్లాడారు. **గోకవరం** అంగన్వాడీలు వర్కర్స్, హెల్పర్స్ సమ్మె శిబిరంలో పాల్గొన్నారు. **పెరవలి** స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సమ్మె శిబిరాన్ని టిడిపి మాజీ ఎంఎల్‌ఎ బూరుగుపల్లి శేషారావు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు అతికాల రామకృష్ణమ్మ, జనసేన మండల అధ్యక్షుడు పిప్పర రవికుమార్, టిడిపి, జనసేన నాయకులు కె.కృష్ణవేణి, బి.నాగవేణి, సెక్టార్ లీడర్లు సిహెచ్.విశాలి, వి.నిర్మల, కన్యాకుమారి, ఎస్.రాణి, ఎన్.శాంత కుమారి, బి.రామలక్ష్మి, పి.దుర్గా లక్ష్మి పాల్గొన్నారు. **తాళ్లపూడి** సమ్మె శిబిరంలో దీక్షలను కొనసాగించారు. **ఉండ్రాజవరం** సమ్మె గురువారం 38వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సమ్మె శిబిరం వద్ద అంగన్వాడీలు మహిళలకున్న శక్తి, సామర్థ్యాలను నిరూపిస్తూ పాటలు పాడుతూ నృత్యం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.రంగనాయకమ్మ, వి.లక్ష్మి, కెఎంఎస్.ప్రసన్న కుమారి, రత్నకుమారి, సిహెచ్.జ్యోతి, మహాలక్ష్మి పాల్గొన్నారు.

ఉండ్రాజవరంలో..

చాగల్లులో..

రాజమహేంద్రవరంలో సమ్మె శిబిరంలో దీక్షలో పాల్గొన్న అంగన్‌వాడీలు

ఉసులమర్రులో గడప గడపకూ..

ప్రజాశక్తి-పెరవలి

మండలం ఉసులమర్రులో గురువారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంఎల్‌ఎ జి.శ్రీనివాస్ నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికీ ఆయన తిరిగారు. వృద్ధులు, మహిళలు, యువతతో మాట్లాడారు. రైతు భరోసా, పింఛను, ఆసరా, చేయూత ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. నవరత్నాల ద్వారా లబ్ధి పొందుతున్న లబ్ధిదారులతో మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పార్టీలు, కుల మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తోందని వైసిపి ప్రభుత్వమేనన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీరమల్లు నాగలక్ష్మి, ఎంపిపి కె.సీతారామ్ ప్రసాద్, వైసిపి మండల అధ్యక్షుడు వీరమల్లు సత్యనారాయణ, జెడ్‌పిటిసి కొమ్మిశెట్టి రామాంజని, జెఎసిఎస్ మండల కన్వీనర్ రామడుగుల సూర్యనారాయణ, దవులూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



సభా స్థలాన్ని పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

టిడిపి సభ ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి- నల్లజర్ల

ఈ నెల 27న గోపాలపురం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు హాజరుకానున్న 'రా కదలి రా' భారీ బహిరంగ సభ ఏర్పాట్లను పలువురు నాయకులు గురువారం పరిశీలించారు. టిడిపి రాజమండ్రి పార్లమెంట్ అధ్యక్షులు మాజీ మంత్రి కెఎస్.జవహర్, గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిపాటి వెంకటరాజు, నల్లజర్ల మండలం దుబచర్లలో గురువారం స్థలాన్ని పరిశీలించారు. వీరితోపాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా నిత్యాన్నదాన వార్షికోత్సవం

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ధవళేశ్వరంలోని స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం వద్ద గురువారం నిత్యాన్నదాన మూడో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు ముత్యాల పోసి కుమార్, సత్య దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాపు కార్పొరేషన్ డైరెక్టర్ ముద్దాల అను పాల్గొన్నారు. దాతలు జి.జయ కుమార్ జి.జయప్రద దంపతుల మనవడు దాతలు జి.నాగార్జున జి.శ్రావ్య కుమారుడు అర్చీస్‌బాబు పుట్టిన రోజు కేక్ కట్ చేశారు. అనంతరం వృద్ధులకు బిస్కెట్లు స్వీట్స్ భోజనాలు అనుపోసి కుమార్ సత్య దంపతులు అందించారు. వారు మాట్లాడుతూ స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్‌లో నిత్యాన్నదాన వార్షికోత్సవానికి రావడం సంతోషంగా ఉందన్నారు, పోసి కుమార్ సత్య దంపతులు చేస్తున్న సేవలు అభినందనీయమని ప్రశంసించారు. సహకరిస్తున్న దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

బిస్కెట్లు, స్వీట్లు పంపిణీ చేస్తున్న దాతలు

బైకులపై కన్యాకుమారికి యాత్ర

ప్రజాశక్తి-కడియం

సంపూర్ణ భారత దేశ యాత్ర చేపట్టారు ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఇద్దరు యువకులు. ఈ యాత్ర గురువారం కడియం చేరుకుంది. మథుర ప్రాంతం నుండి గతేడాది డిసెంబరు 20న వీరు మోటార్ సైకిల్‌పై యాత్రను ప్రారంభించారు. జనవరి 26న గణతంత్ర దినోత్సవ సమయానికి కన్యాకుమారికి యాత్ర చేరుకుంటుందని నితిన్ చౌదరి, ఫ్యూస్ చౌదరి తెలిపారు. భారతదేశంలో ఏయే ప్రాంతాల్లో ఏయే దేవాలయాలు ఉన్నాయి, ఆయా ప్రాంతాల్లో భక్తి భావాలు ఎలా ఉంటాయి అనేదానికి ప్రాధాన్యత ఇస్తూ ఈ యాత్ర చేపట్టినట్లు వీరు తెలిపారు. సుమారు 5500 కిలోమీటర్లు దూరం యాత్ర చేపట్టడానికి టూర్ మ్యాపు తయారు చేసుకున్నట్లు వివరించారు. కన్యాకుమారి నుంచి ద్వాదశ శివలింగాలను దర్శించుకుంటూ ఉత్తర ప్రదేశ్‌కు చేరుకుంటామని వారు తెలిపారు. విశాఖపట్నం, కాకినాడ మీదుగా కడియం చేరుకున్న వీరు రాజమండ్రి, ఏలూరు మీదుగా విజయవాడ వెళ్తున్నట్లు తెలిపారు.

బైకులపై కన్యాకుమారి యాత్ర చేస్తున్న యువకులు

నేరాలు ఘోరాలు

వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

భార్య, ప్రియుడే హంతకులు

ప్రజాశక్తి - పిఠాపురం

మండలంలోని విరవాడ గ్రామంలో ఈ నెల 10న జరిగిన హత్యకు అక్రమ సంబంధమే కారణమని, భార్య, ఆమె ప్రియుడు కలిసి భర్త ఎస్.చిన్న అప్పారావును హత్య చేసినట్లు సిఐ జి.శ్రీనివాస్ తెలిపారు. స్థానిక విలేకరులతో గురువారం ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. మృతుడు విరవాడ గ్రామంలో ఇటుక బట్టీలో కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తువుండేవాడని, 10వ తేదీ రాత్రి సుమారు 11 గంటల సమయంలో అప్పారావు హత్యకు గురైనట్లు మృతుని సోదరి దాకే మరియమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హత్యకేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు తెలిపారు. ఎస్‌డిపిఒ పడాల మురళీ కృష్ణారెడ్డి పర్యవేక్షణలో నాలుగు బందాలను ఏర్పాటు చేసి ముద్దాయిల కోసం ముమ్మరంగా గాలించడం జరిగిందన్నారు. అయితే ఈకేసులో ముద్దాయిలైన నురుకుర్తి సురేష్, సిద్ధాంతపు చిన్నారి(మృతుని భార్య) ఇరువురుని గురువారం చెందుర్తి జంక్షన్ వద్ద గల దుర్గమ్మ గుడి వద్ద అరెస్టు చేశామన్నారు. తమ దర్యాప్తులో ముద్దాయిలు ఇచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం మృతుని భార్య సిద్ధాంతపు చిన్నారికి, ముద్దాయి నురుకుర్తి సురేష్‌కు 4 ఏళ్ల క్రితం ఖమ్మం జిల్లాలో ఇటుకలబట్టీలో పనిచేసేటప్పుడు ఏర్పడిన పరిచయం ప్రేమగా మారి అక్రమ సంభందానికి దారితీసిందన్నారు. విషయం తెలిసిన అప్పారావు తన భార్య చిన్నారిని తీసుకుని ఇంటికి వచ్చేసి 3 ఏళ్లుగా విరవాడ గ్రామ శివారులో ఇటుకల బట్టీ వద్ద కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారని తెలిపారు. ముద్దాయి ఎన్.సురేష్ విరవాడ కూడా వస్తుండడంతో చూసి తన భార్యను మందలిస్తుండడంతో భర్త తన అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడని ఉద్దేశంతో తనభర్తను చంపి ఇరువురూ ఎక్కడికైనా పారిపోవాలనే ఉద్దేశ్యంతో ఓ పథకం ప్రకారం చిన్నారి చెరుకు నరికే కత్తిని కొనుగోలు చేసింది. వీరిద్దరూ ముందుగానే నిర్ణయించుకున్న ప్రకారం ముద్దాయి సురేష్ 10వ తేదీ రాత్రి అప్పారావు ఇంటికి వచ్చాడు. అప్పటికే నిద్రిస్తున్న అప్పారావును ఇంటిలో దాచి పెట్టిన కత్తితో వారిద్దరూ విచక్షనారహితంగా నరికి హత్య చేశారని తెలిపారు. హత్యకు ఉపయోగించిన కత్తిని, రక్తపు మరకలు గల బట్టలు, 2 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశ:లో రూరల్ ఎస్ఐ గుణశేఖర్, సిబ్బంది ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - పిఠాపురం

స్థానిక బైపాస్ రోడ్డులో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు,పోలీసుల తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కత్తులగూడెం ప్రాంతంలో నివాసముంటున్న జోగా త్రిమూర్తులు(70) ద్విచక్రవాహనంపై ఇంటికి వెళుతుండగా బైపాస్ రోడ్డు విరవాడ జంక్షన్ వద్ద కత్తిపూడి నుంచి కాకినాడ వెళుతున్న కారు ఢీకొట్టింది. ప్రమాదంలో త్రిమూర్తులు తీవ్రంగా గాయపడగా, హైవే అంబులెన్స్‌లో పిఠాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న నేపథ్యంలోనే పరిస్థితి విషమించి ఆ వృద్ధుడు మృతి చెందాడు. పిఠాపురం పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు.

దాడి సంఘటనపై కేసు నమోదు

ప్రజాశక్తి - కరప

మండలంలోని నడకుదురు, గురజనాపల్లి రోడ్డు మార్గంలో ఈనెల 17వ తేదీన ఒక వ్యక్తి పై మరో వ్యక్తి కత్తితో దాడి చేసిన సంఘటన పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ టి.రామకృష్ణ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...ఈ నెల 17వ తేదీ రాత్రి సుమారు 10 గంటలకు నడకుదురు గ్రామంలో గురజనాపల్లి గ్రామం వెళ్లే రోడ్డులో ఉన్న జగనన్న జలాధార వాటర్ ప్లాంట్ వెనుక వైపు ఉన్న సిమెంట్ బల్లలపై మర్రి గిరీష్ కుమార్, అతని స్నేహితులు కొల్లు రామ్ మోహన్, యండమూరు అశోక్ లు మద్యం తాగుతున్నారు. మద్యం సేవిస్తున్న సంఘటనను గమనించి పాత గొడవలు దృష్టిలో పెట్టుకుని వందే రాంబాబు వాళ్ళ దగ్గరకు వెళ్ళి, గిరీష్‌తో వాదనకు దిగాడు. వారి ఇద్దరి మధ్య మాట మాట పెరిగి గొడవ జరగడంతో రాంబాబు కత్తితో దాడి చేయగా గిరీష్ కుడికాలు మోకాలు క్రింది భాగంలో బలమైన గాయమైంది. ఈ సంఘటనపై బాధితుడి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండలంలోని మామిడాడ గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ నాగార్జునరాజు తెలిపారు. గురువారం ఆయన తెలిపిన ప్రకారం మామిడాడ గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్టు తనకు వచ్చిన సమాచారం మేరకు తమ సిబ్బందితో గ్రామాల్లో దాడులు నిర్వహించినట్లు తెలిపారు. దాడుల్లో వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతను వద్ద నుంచి 22 మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

20 లీటర్ల సారా స్వాధీనం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని మరలావ గ్రామంలో గురువారం నిర్వహించిన దాడుల్లో 20 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఇబి ఎస్ఐ వై.నాగేంద్రకృష్ణ తెలిపారు. ఈ దాడుల సందర్భంగా సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 800 లీటర్లు బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు తెలిపారు. పెద్దాపురం స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో తప్పించి తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచామన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

ధవలేశ్వరంలోని స్థానిక రామపాదాల రేవు వద్ద గుర్తు తెలియని 40 సంవత్సరాలు వయసు గల మృతదేహం గోదావరిలో తేలింది. స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటనా ప్రాంతానికి చేరుకుని మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు ధవళేశ్వరం పోలీసులు కేసు నమోదు చేశారు.

ఎన్‌టిఆర్‌కు ఘన నివాళి

మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి.రామారావు 28వ వర్ధంతి సందర్భంగా టిడిపి శ్రేణులు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

రాజమహేంద్రవరం తిలక్ రోడ్డులోని సిటీ కార్యాలయం వద్ద ఎన్‌టిఆర్ విగ్రహానికి మాజీ ఎంఎల్‌సి ఆదిరెడ్డి అప్పారావు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్రే శ్రీనివాసరావు, మజ్జి రాంబాబు, రెడ్డి మణేశ్వరరావు, బుడ్డిగ రాధా తదితరులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. 250 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. **గోపాలపురం** టిడిపి సీనియర్ నాయకులు యంట్రప్రగడ మంగారావు సాగిపాడు శివారులో ఉన్న లెప్రసిక్ కాలనీలో పండ్లు, డ్రింకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బండారు గనిరాజు, ముప్పిడి అనిల్‌కుమార్, పిల్లి కృష్ణ, వెల్లంకి జయ, శివ, సూర్యం, షేక్ మస్తాన్, చాపల శేఖర్, తూరపాటి గోపాలం, షేక్ హకీమ్ పాల్గొన్నారు. **దేవరపల్లి** యర్నగూడెంలో విజయ భాస్కర్ తదితరులు నివాళులర్పించారు. **సీతానగరం** రఘుదేవపురంలో టిడిపి రాజానగరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. **చాగల్లు** నేలటూరులో ఎన్‌టిఆర్ విగ్రహానికి టిడిపి నాయకులు,కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. టిడిపి సీనియర్ నాయకులు ఆళ్ల హరిబాబు, తాళ్ళూరు హరిశ్చంద్ర ప్రసాద్, దొంగ రామకృష్ణ, తాళ్లూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు. **తాళ్లపూడి** నామన పరమేశ్వరరావు ఆధ్వర్యంలో, నామా సురేంద్ర రావూరుపాడులో, రేకపల్లి ముత్యాలరావు అన్నదేవరపేటలో, కొఠారు వెంకట్రావు మలకపల్లిలో, సిహెచ్ వెంకట్రావు రాపాక తిలక్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. అన్నదేవరపేటలో వృద్ధులు, నిరుపేదలు, పారిశుధ్యకార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. యువగళం జిల్లా నాయకులు కాకర్ల సత్యేంద్ర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు కె.హనుమంతరావు, జివి.ప్రసాద్, కె.గణేష్, టి.భరత్, ఎల్.ఆదిత్య, కె.జగన్, వి.బంగార్రాజు, జి.అమ్మిరాజు, కేశవ పాల్గొన్నారు. **పెరవలి** నిడదవోలు-నరసాపురం రహదారి ప్రక్కన ఎన్టీఆర్ విగ్రహం వద్ద మాజీ ఎంఎల్ఎ బూరుగుపల్లి శేషారావు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. దాత సలాది కృష్ణమూర్తి ఆర్థిక సాయంతో 30 మంది వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కుర్చీలు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కొత్తపల్లి అగ్రహారంలో అతికల రామకృష్ణమ్మ, సలాది కృష్ణమూర్తి, బండారు సాయిబాబా, రాపాక ప్రమీల కుమారి, బొడ్డు రామాంజనేయులు, మంగం రామారావు, అబ్బిశెట్టి సత్తిరాజు, జనసేన పార్టీ నాయకుడు పిప్పర రవికుమార్, వీరవల్లి శ్రీనివాస్, టిడిపి నాయకులు మాణికరెడ్డి మురళీకృష్ణ, పంపన మావళ్లు, సలాది శ్రీహరి, బట్న రవిబాబు, మారిసెట్టి రాంబాబు, పసలపూడి మల్లేశ్వరరావు, బండారు సత్యం, నల్లాకులవారిపాలెం సర్పంచ్ నల్లకుల వెంకటేశ్వరరావు, వాకలపూడి వీర్రాజు, ముళ్లపూడి రాజేంద్రప్రసాద్, కంటిపూడి సూర్యనారాయణ, మేడిచర్ల బుజ్జి, ననుబోలు రాధాకృష్ణ, కారుమూరి శేషు, వర్రే పెద్దబ్బులు, రంగినీడి కట్లయ్య, పాములపర్తి కృష్ణమూర్తి, వేంద్ర వెంకట రామమూర్తి పాల్గొన్నారు. **గోకవరం** మండలంలోని అచ్యుతాపురంలో కోలా ఏసుబాబు, ఈది అశోక్, కొత్తపల్లి సత్యనారాయణ, నల్లల నాగేశ్వరరావు ఘనంగా నివాళులర్పించారు. కోలా మల్లికార్జునరావు, పిట్టా అరుణ్, చిటికెన సత్యనారాయణ, అయినం నాగు, లంక పెదవెంకన్న, పెనుముచ్చ అచ్చయ్య, దువ్వాని సురేష్, యవ్వాకుల సత్యనారాయణ, మద్ద నరసింహ, లంక శ్రీను, లంక చినవెంకన్న, పిట్ట నాగేంద్రుడు, అరుగుల పండు, ఆదినారాయణ, గంగిశెట్టి సీతారాములు, గుర్రాల నారాయణ, బుల్లబ్బాయి, తోర్లపాటి సత్యనారాయణ పాల్గొన్నారు. **నల్లజర్ల** ఘంటావారిగూడెంలో తాతిన సత్యన్నారాయణ ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పిచ్చుకల రమణారావు, నాదెళ్ల శ్రీరామ్ చౌదరి, రాజులపాటి ఆదినారాయణ, నాదెళ్ల మురళి, యలమర్తి రత్నకిషోర్, యలమర్తి శ్రీనివాసరావు, గుత్తికొండ రాంబాబు, గంటా సతీష్, దుద్దే దొరబాబు, ఉండ్రాజువరపు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **రాజానగరం** రాజానగరం ఇన్‌ఛార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి ఆధ్వర్యంలో సూర్యారావుపేటలో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గంగిశెట్టి చంద్రబాబు, కందుల రాయుడు, నూనె వెంకన్న, చిట్టిప్రోలు పద్దరాజు, నీలపాల అరవరాజు పాల్గొన్నారు. **ఉండ్రాజవరం** పాలంగి స్పందన మానసిక వికలాంగుల కేంద్రంలో టిడిపి నిడదవోలు నియోజకవర్గ నాయకులు కుందుల సత్యనారాయణ దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. వారికి భోజన ఏర్పాట్లు చేశారు. వేలివెన్నులో పార్టీ ఇన్‌ఛార్జ్ బూరుగుపల్లి శేషారావు, సర్పంచ్ అత్తిలి సత్యనారాయణ, ఉండ్రాజవరంలో మండలం టిడిపి అధ్యక్షులు సింహాద్రి రామకృష్ణ, ఎంపిటిసి పసల సుబ్బారావు, కాల్దారిలో మాజీ జెడ్పిటిసి కోమట్లపల్లి సుబ్బారావు, సూర్యారావుపాలెంలో వల్లేపల్లి రాజా, నందిన శ్రీనివాస్, మెండే శ్రీనివాస్, చివటంలో ముళ్లపూడిలో పాండురంగ, దత్తుడు శ్రీనివాస్, పాలంగిలో ఈడుపుగంటి ఉదయ్ కుమార్, కొమ్మర చంటి, కొడమంచిలి ఏసేబు, చెల్లింకి తమ్మయ్య, వెలిచేటి బోసు, వెంకట్, ముదునూరి రవీంద్ర రాజు, దాసరి వెంకన్న, తాడిపర్రులో పెండ్యాల గోవింద్, అక్కిన సురేంద్ర పాల్గొన్నారు. **కడియం** దేవీచౌక్ సెంటర్‌లో టిడిపి నాయకులు ఘన నివాళులు అర్పించారు. టిడిపి మండల అధ్యక్షుడు వెలుగుబంటి నాని, మార్గాని సత్యనారాయణ, చెల్లుబోయిన శ్రీనివాస్, ప్రత్తిపాటి రామారావు చౌదరి, జల్లి కృపారావు, వాసంశెట్టి నాగబాబు, వనుం సూరిబాబు, అనసూరి గోవిందరాజు, వరగోగుల సత్యనారాయణ, గుత్తుల కృష్ణ పాల్గొన్నారు.

రాజమహేంద్రవరంలో..

గోపాలపురంలో..

యానాం వార్తలు

ఎస్ఐ ప్రభాకర్‌కు సత్కారం

ఉద్యోగన్నోతి పొందిన ప్రభాకర్‌ను అభినందిస్తున్న అభిమానులు

ప్రజాశక్తి - యానాం

నియోజకవర్గ పోలీస్ శాఖలో పని చేస్తున్న 180 మందికి ఇటీవల పాండి చ్చేరి ప్రభుత్వం ఉద్యోగున్నతి లభించింది. స్థానిక అంబేద్కర్ నగర్ గ్రామానికి చెందిన జిల్లెల్ల ప్రభాకర్‌కు 2వ కోస్టల్ ఎస్ఐగా ఉద్యోగున్నతి సాధించారు. ఈ సందర్భంగా పలువురు దళిత నాయకులు స్థానిక పాత బస్టాండు, అంబేద్కర్ సర్కిల్ వద్ద ప్రభాకర్ దంపతులను ఘనంగా సత్కరించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శిఖిలే జయరాం, చెల్లి గోపి, రెయ్యా ప్రసన్నకుమార్, కోరాపు కామేశ్వరావు, కుసుమ సతీష్, కోరుకొండ ప్రసాద్, బచ్చల దేవి, చింతకాయల గోపీ, పెట్టా హరి, దుగ్గదూర్తి మనోజ్, పంతగడ సూర్యణారాయణ, కోరాపు కామేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

అవుట్ సోర్సింగ్ సిబ్బందికి సంఘీభావం

ఆందోళన చేస్తున్న ఉద్యోగులకు సంఘీభావం తెలిపిన డిఎంకె నాయకులు

ప్రజాశక్తి - యానాం

వేతన బకాయిలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని యానాం ప్రభుత్వ ఆరోగ్యశాఖ అవుట్‌సోర్సింగ్ సిబ్బంది చేపట్టిన నిరసన గురువారం 16వ రోజుకు చేరింది. స్థానిక డిఎంకె పార్టీ నాయకుడు అరదాడి పోసియ్య, దరియాలతిప్ప యూత్ నాయకుడు లంకే జాన్‌లు సిబ్బందికి సంఘీభావం తెలిపారు. సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 40 మంది విధులు బహిష్కరించడంతో ఆసుపత్రిలో అపరిశుభ్రత నెలకొంది. ఈ విషయమై ఆరోగ్యశాఖ డైరెక్టరుతో మాట్లాడినట్లు డిప్యూటీ డైరెక్టర్ టి. రవిశంకర్ తెలిపారు.

అక్రమంగా తరలిస్తున్న మద్యం స్వాధీనం

ప్రజాశక్తి - యానాం

గిరియంపేట గ్రామానికి చెందిన మల్లాడి గంగాద్రి తన బైక్‌పై అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని ఈనెల 14న దరియాలతిప్ప రోడ్డులో పట్టుకున్నట్లు ఎస్ఐ కట్టా సుబ్బరాజు తెలిపారు. దానిలో రూ.6,500 ల విలువ గల 28 మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.గురువారం దానిని ఎక్సైజ్ డిపార్ట్మెంట్‌కు అందజేశామన్నారు.

సమాజ సేవకు నిలువెత్తు నిదర్శనం సఖిరెడ్డి

డాక్టర్ విజయబాబును అభినందిస్తున్న సిబ్బంది, అభిమానులు

ప్రజాశక్తి - ఏలేశ్వరం

సమాజ సేవకు నిలువెత్తు నిదర్శనం డాక్టర్ సఖిరెడ్డి విజయబాబు అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కిసాన్ సెల్ కో-ఆర్డినేటర్ ఉమ్మడి వెంకట్రావు అన్నారు. స్థానిక విజయ నర్సింగ్ హోమ్‌లో విజయబాబు 70వ పుట్టినరోజును పురస్కరించుకుని దుస్సాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ ఏలేశ్వరంలో 40 సంవత్సరాలకు పైగా తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించడమే కాకుండా లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగాను, స్పోర్ట్స్ వెల్ఫేర్ క్లబ్ అధ్యక్షునిగాను, మత బోధకుడిగాను అనేక సేవలందిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువిఆర్ సీట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సిబ్బంది పాల్గొన్నారు.

సాంబమూర్తిని పరామర్శించిన ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని బలరామపురం గ్రామానికి చెందిన అచర్తి సాంబమూర్తిని ఎంఎల్‌ఎ పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ గురువారం పరామర్శిం చారు. ఇటీవల ప్రమాదానికి ఆయన గురయ్యారు. ఈ సమాచారాన్ని తెలుసుకున్న ఎంఎల్‌ఎ ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో వైసిపి మండల అధ్యక్షులు జిగిరెడ్డి శ్రీను, డిసిసిబి డైరెక్టర్ పులి మధు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-కడియం

మురమండ గ్రామంలో నిర్వహించిన పైడిమళ్ల జాన్ కెనడీ మెమోరియల్ క్రికెట్ టోర్నీ విజేతలకు గురువారం బహుమతులు అందజేశారు. రన్నర్‌గా కడియం టీమ్, విన్నర్‌గా మురమండ టీములు నిలిచాయి. జాన్ కెనడీ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు శాంతకుమారి, జగదీష్, శిరీష, ఉమా సాయి, సురేష్ కుమార్ మల్లికా ఈ టోర్నమెంట్‌ను నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అయినవిల్లి రుక్మిణి అధ్యక్షతన జరిగిన ఈ టోర్నమెంట్ ఫైనల్‌లో ముఖ్య అతిథులుగా వైసిపి మండల అధ్యక్షుడు యాదల సతీష్ చంద్ర స్టాలిన్, పార్టీ రాష్ట్రకార్యదర్శి గిరజాల బాబు, జెసిఎస్ కన్వీనర్ తాడాల విష్ణు చక్రవర్తి పాల్గొని విజేతలకు నగదు, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమమలో డిసిఎంఎస్ డైరెక్టర్ అయినవిల్లి వెంకటేశ్వర్లు, సచివాలయ కన్వీనర్లు కొప్పాక రమణ, బిళ్లకుర్తి గంగాజలం, నాయకులు, ముమ్మిడివరపు సుధాకర్, అడ్డాల ప్రభుదాస్, బూరా సత్యనారాయణ, కొల్లి అవినాష్ పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలు

నిత్యావసర సరుకుల పంపిణీ

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

లయన్స్ క్లబ్ కాకినాడ విజన్ ఆధ్వర్యంలో అవసరార్ధులకు నిత్యవసర సరుకుల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు ఎం.ప్రసూన మాట్లాడుతూ మనం చేస్తున్న మంచి పనులు కనిపిస్తుంటే మనిషికి కలిగే ఆనందం ఎనలేనిదన్నారు. ఆర్తులను శక్తి మేరకు ఆదుకోవడమే జీవిత సారమని అన్నారు. మానవసేవయే మాధవ సేవ అనే సద్భావనతో మంచి పనులు చేయాలని అన్నారు. ఆ దిశగా తమ క్లబ్ సభ్యులైన చల్లా విజయలక్ష్మి, బి.రాణిల సౌజన్యంతో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి రెడ్డి, శ్రీవాణి, శైలజ, చింతపల్లి సుబ్బారావు, రేలంగి బాపిరాజు, రాజా తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి సత్తిబాబు

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

గ్రామాల పరిధిలో సమస్యల పరిష్కారం లక్ష్యంగా సర్పంచులు, ఎంపిటిసిలు సంయు క్తంగా కృషి చేయాలని సామర్లకోట ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు పిలుపునిచ్చారు. రెండు రోజుల పాటు మండల పరిధిలో ఎంపిటి సిలు, సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై ఇచ్చే శిక్షణా తరగతులు గురువారం ఎంపిడిఒ కార్యాలయంలో గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎంపిడిఒ డి.శ్రీలలిత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి సత్తిబాబు మాట్లాడుతూ మాట్లాడుతూ అభివృద్ధి తోపాటు నిత్యం ప్రజలకు త్రాగునీరు, సమస్యలపై పంచాయతీలు దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంది స్తున్న పథకాలు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ఎంపిడిఒ శ్రీలలిత మాట్లాడుతూ ఈ శిక్షణ శుక్రవారం కూడా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి కర్రి హరికృష్ణ సత్యారెడ్డి పాల్గొన్నారు.

కులగణన సర్వేపై అవగాహన

ప్రజాశక్తి-కడియం

ఎపి రాష్ట్ర ప్రభుత్వం, కుల గణన సర్వే నిర్వహించాలన్న ఆదేశాల మేరకు, జిఎస్‌డబ్ల్యుఎస్ డిపార్ట్‌మెంట్ ద్వారా డిజిటల్ సర్వేను నిర్వహించనున్నారు. దీనికి అవసరమైన అవగాహన సమీక్ష గురువారం కడియం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు, పంచాయితీ కార్యధర్శులు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఎంపిడిఒ కె.రత్నకుమారి మాట్లాడుతూశుక్రవారం నుంచి ప్రతిపాదిత సర్వేను విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు సుజాత, విస్తరణాధికారి వైఎన్‌ఎన్‌వి.లక్ష్మి, ఇంజినీరింగ్ అధికారి సిహెచ్.త్రిమూర్తులు, గృహ నిర్మాణ ఎఇ ఎన్‌ఆర్‌వి శ్రీకాంత్, ఎఇ కె.ద్వారకా దేవి, డి.సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రణాళిపై సమీక్ష

ప్రజాశక్తి-చాగల్లు

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపిపి మట్టా వీరాస్వామి అధ్యక్షతన 2024-25కు గ్రామాభివృద్ధి ప్రణాళిక తయారీపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలోని గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు (గ్రేడ్ 1-5), డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. ఎంపిడిఒ పాతూరు నిర్మల కుమారి, ఇఒపిఆర్‌డి ప్రాజెక్ట్‌లపై పిపిటి ఆన్‌లైన్ చేసే విధానం వివరించారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

ప్రజాశక్తి - కిర్లంపూడి

మండలంలోని తామరాడ జడ్‌పి ఉన్నత పాఠశాలలో 2001-02 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ప్రస్తుతం వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారు, పూర్వ విద్యార్థులు సంక్రాంతి పురస్కరించుకుని స్వస్థలానికి వచ్చారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతోపాటు కలుసుకుని ఆటపాటలతో సందడి చేశారు. ఒకరికొకరు పరిచయం చేసుకుని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఆరిశ హనుమంతరావు, మోటేపల్లి శివరామ గణేష్, ఆరిశ సత్యానందం, పల్లెకల సుబ్బారావు, సరిసే సంతోష్, పేపకాయల గంగాధర్, నీటిపల్లి సతీష్, పల్లెకల సంధ్య పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE II ADDL. DISTRICT JUDGE cum M.A.C.T. AT: VISAKHAPATNAM
M.O.P.128/2020

Between:
Karri Naga Lakshmi...Petitioner
And:
Koppisetty Venkateswara Rao & 3 others ...Respondents

NOTICE

To,
R-1:Koppisetty Venkateswara Rao
S/o. Nageswara Rao,
Hindu, aged 34 years,
R/at Mummidivaram Village,
East Godavari District.

Please take notice that the above-named petitioner herein has filed the above M.O.P. against you and other respondents claiming compensation and the matter stands posted to **23-01-2024** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **23-01-2024** at **10:30 A.M.** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
B. RAMA GOPALA RAJU,
CH. GEETHA,
Advocates
Narsipatnam,
Anakapalli District.

డాక్యుమెంట్ పోయినది

తూర్పుగోదావరి జిల్లా, పెరవలి మండలం, కానూరు అగ్రహారం గ్రామానికి చెందిన హరిదాసు ఏసుబాబు కు గ్రామంలో రి.స. నెం. 24/4 లో 84 చ॥గ॥ స్థలం **డాక్యుమెంట్ నెం. 6651/2018** తీసుకొని కానూరు నుండి నిడదవోలు వెళుతుండగా మార్గమధ్యలో పడిపోయినది. దొరికినవారు క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

అడ్రస్:
హరిదాసు ఏసుబాబు
S/o. హరిదాసు సత్యనారాయణ
కానూరు అగ్రహారం గ్రామం
పెరవలి మండలం, తూర్పుగోదావరి జిల్లా
సెల్: 9393887593

PUBLIC NOTICE

I have shares of KIRLOSKAR OILS AND KIRLASKAR ENGINEERS INDIA LIMITED and DEEPAK FERTILIZERS AND PETROCHEMICAL LIMITED and few more shares. For the purpose of making D-mart account of the said shares, on 6-1-2024 my son left for Share consultant office along with Original Share Certificates. My son was carrying shares in a bag while on the way he lost the said bag containing shares on the main road Peddapuram. No matter how hard we searched, we could not find the bag. So if any one finds the bag of the respective shares. I can give suitable remuneration to the following address.

KAPAGANTI SUBRAHMANYAM
S/o. Anjaneyulu, Varjulavari Street
Peddapuram - 533437
Cell: 9290277777

CHANGE OF NAME

I, **VARANASI VIJAYA LAKSHMI** W/o. Varanasi Krishna Sai Kumar, D.No.65-17-28, Kanaka Maha Lakshmi Street, Dwarakanagar, Kakinada, Kakinada Dist, A.P. I have changed my name from **VARANASI ANANTHA VIJAYA LAKSHMI** (Old name) to **VARANASI VIJAYA LAKSHMI** (New name) hence forth I am being called **VARANASI VIJAYA LAKSHMI** W/o. Varanasi Krishna Sai Kumar, for all purposes.

మహారాజశ్రీ పిఠాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. 574/2023, O.S. 182/2023

బిట్వీన్:
బందం చిరంజీవి **-పిటిషనర్/ప్రతివాది**
మరియు
గొర్రెల మంగబాబు, S/o. వెంకటరమణ, వయస్సు 41 సం॥లు, మిరపకాయల వీధి, పిఠాపురం. **-రెస్పాండెంట్/ప్రతివాది**

పై నెంబరు పిటిషన్‌లో రెస్పాండెంట్/ప్రతివాది అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను అవి తీసుకొనక ఉద్దేశపూర్వకముగా కాలయాపన చేయుచున్నందున మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది. 30-01-2024వ తేదీకి పేపరు ప్రకటన ద్వారా వాయిదా వేసియున్నారు. సదరు వాయిదాకు **ది. 30-01-2024వ తేదీ ఉదయం గం॥ 10.30లకు** మీరు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును. కావున తెలియచేయడమైనది.

ఎ.వి.కోటేశ్వరరావు, అడ్వకేట్
పిఠాపురం, సెల్: 9866189838

మహారాజశ్రీ పిఠాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 182/2023

బిట్వీన్:
బందం చిరంజీవి **-వాది**
మరియు
గొర్రెల మంగబాబు, S/o. వెంకటరమణ, వయస్సు 41 సం॥లు, మిరపకాయల వీధి, పిఠాపురం. **-ప్రతివాది**

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను అవి తీసుకొనక ఉద్దేశపూర్వకముగా కాలయాపన చేయుచున్నందున మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది. 30-01-2024వ తేదీకి పేపరు ప్రకటన ద్వారా వాయిదా వేసియున్నారు. సదరు వాయిదాకు **ది. 30-01-2024వ తేదీ ఉదయం గం॥ 10.30లకు** మీరు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును. కావున తెలియచేయడమైనది.

ఎ.వి.కోటేశ్వరరావు, అడ్వకేట్
పిఠాపురం, సెల్: 9866189838

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, రమణయ్యపేట, గైగోలుపాడు, వినాయక టెంపుల్, డోర్ నెం. 3-89 కాపురస్తులు **కాకర రాజు గారి భార్య కాకర సంతోషి** ఇచ్చిన సంజాయిషీపై తెలియజేయునది ఏమనగా, కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, తిమ్మాపురం, డోర్ నెం. 1-62 గ్రామ కాపురస్తులు బడుగు సూర్యప్రకాష్ గారి కుమార్తెలు అనగా బొల్లం ప్రసాద్ గారి భార్య 1. బొల్లం రమాదేవి, జగ్గంపేట మండలం, కాట్రావులపల్లి గ్రామం, ఎస్సీ కాలనీ, డోర్ నెం. 5-66/1 కాపురస్తులు కానేటి లచ్చబాబు గారి భార్య, 2. కానేటి సుశీల గార్ల ద్వారా పూర్వం తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, సామర్లకోట సబ్ రిజిస్ట్రార్‌లో చేరిన తిమ్మాపురం గ్రామపంచాయతీకి చెందిన తిమ్మాపురం గ్రామం తాలూకు సర్వే నెం. 326, పూర్వం డోర్ నెం. 1-211 ప్రస్తుత డోర్ నెం. 2-11, అసెస్మెంట్ నెం. 129 చెందిన రెండు ప్రతులుగా గల 129.93 చ॥గ॥లు లేక 108.63 చ॥మీ॥లు స్థలము అందలి ఆర్.సి.సి. డాబా ఇల్లు క్రయం చేయదలచి నా క్లయింటు అగ్రిమెంటు చేసుకొనియున్నారు. ఎవరికైనా సదరు ఆస్తి క్రయంపై ఎటువంటి అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న ఎడల తగు ఆధారములతో వారం రోజులలోపు లిఖిత పూర్వకంగా చేయవలసిందిగా కోరడమైనది.

గుదిమెళ్ళ శ్రీభాస్కరాచార్యులు
అడ్వకేట్, డోర్ నెంబర్: 12-2-141,
శ్రీ కుంతీ మాధవస్వామి గుడి వీధి,
పిఠాపురం, సెల్: 8121678123